

పోక్సో కేసులో ముద్దాయికి మూడేళ్ల జైలుశిక్ష

ప్రజాశక్తి - దొరవారిసత్రం

పోక్సో కేసులో ఓ ముద్దాయికి మూడేళ్ల జైలుశిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించినట్లు డిఎస్‌పి చెంచుబాబు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్‌పి ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి, ముద్దాయిలకు కఠిన శిక్షలు పడేలా చేసిన నాయుడుపేట డిఎస్‌పి చెంచుబాబు, రూరల్ సిఐ సంగమేశ్వరరావు, దొరవారిసత్రం ఎస్ఐ అజయ్‌కుమార్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఈ కేసు విచారణ జరిగింది. నాగారాజు కొడుకు కల్లెంకాం సుమన్ (27) దొరవారిసత్రం మండలంలో ఓ బాలికను కొంతకాలంగా వేధిస్తూ కత్తిని గొంతుపై ఉంచి బెదిరించి, ఎవరికైనా చెబితే చంపేస్తానని లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. అతనిపై క్రైమ్ నెంబర్, 79/2022 పోక్సో కేసు నమోదయ్యింది. విచారణ అనంతరం జడ్జి సి.సుమ మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు.

అలిపిరిలో భద్రత డొల్ల

యథేచ్ఛగా డ్రోన్ కెమెరా తరలింపు

సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టేనా..?

ప్రజాశక్తి - తిరుమల



శ్రీవారి సన్నిధిలో డ్రోన్ కెమెరా ఎగరవేస్తూ పట్టుబడిన భక్తుడు

తిరుమలలో మరోసారి డ్రోన్ వినియోగం కలకలం రేపింది. తిరుమలలోని శిలాతోరణం వద్ద జైపూర్‌కు చెందిన శుభంఖండేల్ వాల్ అలియాస్ సర్వకృష్ణ దాస్ డ్రోన్ కెమెరాను ఎగరవేశాడు. శిలాతోరణం ఏరియాల్ వ్యూను కెమెరాలో బంధించేందుకు ప్రయత్నించాడు. అయితే ఇది గమనించి భక్తులు వెంటనే టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో టీటీడీ అధికారులు అక్కడికి చేరుకుని డ్రోన్ వినియోగించిన వ్యక్తిని గుర్తించారు. అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆ వ్యక్తి ప్రవాస భారతీయుడిగా తెలుస్తోంది. టీటీడీ విజిలెన్స్ అధికారులు డ్రోన్ కెమెరాలో రికార్డయిన దశ్యాలను అధికారులు పరిశీలించారు. విచారణ అనంతరం ఆ వ్యక్తిని తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గతంలోనే డ్రోన్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే కొందరు మాత్రం అత్యుత్సాహంతో తిరుమల కొండపై డ్రోన్‌లు ఎగరవేస్తూ... టీటీడీ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. అయితే తిరుమల పవిత్రతను దెబ్బతీసే ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని టీటీడీని భక్తులు కోరుతున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో భక్తుల తనిఖీల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. భక్తుల తనిఖీల విషయంలో పలుమార్లు పిర్యాదులందినా ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందిని బలి చేస్తున్నారు. తిరుమల ఆలయ భద్రతను దష్టిలో పెట్టుకుని యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడాలని టీటీడీ పాలకమండలి ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ భద్రతను దాటుకొని ఒకరిద్దరు ఇలా తిరుమల కొండపై డ్రోన్లు ఎగరవేస్తున్న ఘటనలతో టీటీడీ భద్రత చర్యలపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితి నెలకొంది.

అంధుడు హర్షవర్ధన్ ప్రపంచ రికార్డు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అంధుడైన మురారీ హర్షవర్ధన్ (11) ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా 'నాన్‌స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీటాస్క్ రోడ్డు స్కేటింగ్ మార్థాన్' చేయడానికి శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల క్రీడా ప్రాధికార సంస్థలు ఈ రికార్డుని పూర్తి చేయడానికి సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. కర్నాటక–ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుల వద్ద నంగిలి చెక్‌పోస్టు నుంచి పలమనేరు, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి మీదుగా పుత్తూరుకు చేరుకోనున్నారు. వజ్ర వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్ ల ప్రతినిధులు సంయుక్తంగా పాల్గొననున్నారు. ముఖ్య కోచ్ జి. ప్రతాప్, శాప్ కోచ్ వి.జి. ప్రేమ్ నాథ్ మరియు టాలెంట్ స్కేటింగ్ అకాడమీ ప్రతినిధులు పర్యవేక్షించనున్నారు.

దిత్వా నిర్వాసితులకు ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి -కోట

దిత్వా తుఫాన్ నేపథ్యంలో వర్షం వల్ల నివాస గహాల్లో నీరు చేరడంతో నిత్య అవసరాలు తీర్చుకోలేక ఇబ్బందులు ఎదుర్కొన్న పలు కుటుంబాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి.గంగా ప్రసాద్, గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం.సునీల్ కుమార్ సహాయ సహకారాలతో కోట మండలంలోని పలు కుటుంబాలకు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. వర్షాలు సైతం లెక్కచేయకుండా కోట మండలంలోని నెల్లూరు పల్లి, కొత్తపాలెం, శ్యామసుందర పురం, నారుమెట్ట గిరిజన కాలనీ, కోటమ్మ గుడి కాలనీ, శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ, వెంకన్నపాలెం, గూడలి, దక్షిణ పొలం, కొండమిట్ట, ప్రకాశం కాలనీ గ్రామాలలో గత రెండు రోజుల నుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఆహార పొట్లాలను అందిస్తున్నారు. టిడిపి నాయకులు తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, పల్లె మల్లు. వెంకటకషారెడ్డి పాల్గొన్నారు.

గ్రామీణాభివృ ద్ధి వేగవంతం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించినట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. గురువారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోలురులో నూతనంగా నిర్మించిన పంచాయతీరాజ్ శాఖకు చెందిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుండి డిడిఓ కార్యాలయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేరవేయడం తోపాటు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు .ప్రతి పల్లెకు మెరుగైన పరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

సూళ్లూరుపేటలో

950 ఎకరాల్లో వరి పంట నష్టం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నంద్యాల నుంచి తెచ్చి సూళ్లూరుపేట మండలంలో నాటిన వరి విత్తనాల వల్ల 850–950 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిందని, నాటిన నెలరోజుల్లోనే పంట వెన్నుపోవడం ప్రారంభమయ్యిందని రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత పేర్కొన్నారు. స్థానికంగా విత్తనాలు విక్రయించిన షాపు యజమాని నంద్యాల నుంచి విత్తనాలు తెచ్చినట్లు చెప్పారన్నారు. నష్టాన్ని పరిశీలించడానికి వచ్చిన నంద్యాల సంస్థ ప్రతినిధులు రైతులకు నష్టపరిహారం అందిస్తామని మాట ఇచ్చి స్పందించకపోవడం దారుణమన్నారు. నాశిరకం విత్తనాలు ఇచ్చి రైతులను నట్టేట ముంచారన్నారు. ప్రస్తుతం వారికి ఫోన్ చేస్తుంటే స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేవారు. ఎకరాలకు 50వేలు ఖర్చు పెట్టి వరినాటితే రైతులు గుండెలు బాదుకునే పరిస్థితి ఉందన్నారు. నాణ్యమైన విత్తనాల సరఫరాలో ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు.

స్క్రబ్ టైఫస్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి : ఎంపీ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, వైద్య శాఖ అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో చిత్తూరు ముందంజలో ఉండడం ఆందోళనకు గురిచేస్తోందని ఎంపీ తెలిపారు. తిరుపతి జిల్లాలో కూడా కేసులు పెరుగుతున్నాయి, కావున ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ చిన్న అనుమానం వచ్చినా సమీప ఆసుపత్రిలో వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

సత్యవేడు నియోజకవర్గాన్ని కాపాడండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా అన్ని పార్టీలు ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేస్తే అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా ఆదిమూలం తెలుగుదేశం పార్టీ నుండి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారని, ప్రస్తుతం అధిష్టానం సమన్వయకర్తగా నియమించిన శంకర్ రెడ్డి వలన సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని సత్యవేడు టిడిపి నాయకులు మురళి, మాజీ ఎంపీపీలు సుబ్రమణి, గోవింద స్వాములు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సత్యవేడు నియోజకవర్గంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను ప్రోటోకాల్ కార్యక్రమాల నుండి ప్రణాళిక బద్ధంగా తప్పిస్తూ, నియోజకవర్గంలోని దళితుల మధ్య శంకర్ రెడ్డి చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. అధిష్టానం సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోక ముందే జరుగుతున్న పరిణామాలపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆదాయం రూ.1.41 కోట్లు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి స్వామీ అమ్మవార్లకు, పరివార దేవతలకు భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం ఒక కోటీ 41 లక్షలా 30 వేలా 77 రూపాయలు వచ్చింది. స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం హుండీ లెక్కింపులు జరిగాయి. ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో బాపిరెడ్డి పర్యవేక్షణలో లెక్కింపు జరిగింది. బంగారం 0.34 గ్రాములు, వెండి 375.800 కిలోలు, 108 విదేశీ నోట్లు వచ్చాయి.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

విలేకరుల సమావేశంలో టెంకాయల దామోదరం

భారత విద్యార్థి ఫెడరేషన్ 25వ మహాసభలను ఈనెల 12, 13, 14 తేదీలలో తిరుపతి కచ్చపి ఆడిటోరియం వేదికగా నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ గౌరవాధ్యక్షులు టెంకాయల దామోదరం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, కార్యదర్శి రవి తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఎస్ఎఫ్ఐ ఆహ్వాన సంఘం కన్వీనర్ పవిత్రతో కలిసి వారు మాట్లాడారు. అందరికీ విద్య, ఉపాధి అవకాశాలు రావాలని ఎస్ఎఫ్ఐ ఎన్నో పోరాటాలు చేస్తుందన్నారు. ఈ మహాసభలకు వందల సంఖ్యలో విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారని, రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై కీలకమైన చర్చ నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థలను వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయకుండా అందరికీ విద్య అందేలా కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. విద్యారంగ సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమాలకు ఈ రాష్ట్ర సదస్సు పిలుపునిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో ఆఫీస్ బ్యానర్స్ వినోద్, తేజ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి 'ఇంధన పరిరక్షణ'పై పోటీలు : సిఎండి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇంధన పరిరక్షణ – ఆవశ్యకతపై వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. డిస్కమ్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంస్థ పరిధిలోని తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 9, 10వతరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు మాత్రమే, ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ ఇంధన పరిరక్షణ అంశంపై వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ లో ఇంధన పరిరక్షణ– ఆవశ్యకత అంశంపై స్టాల్స్ ఏర్పాటు పోటీల్లో పాల్గొనేందుకు వీలుగా తమ పేరు, చిరునామా, మొబైల్ నంబరు, ఈ–మెయిల్ తదితర వివరాలను వాట్సాప్ నంబరు: 87124 80430 ద్వారా డిసెంబరు 10వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగానూ, అదే అంశంపై సజనాత్మక ఆలోచనలతో తెలుగు లేదా ఇంగ్లీష్ భాషల్లో 2 నిమిషాల నిడివిగల షార్ట్ వీడియోస్‌ను వాట్సాప్ నంబరు: 87124 80431 ద్వారా డిసెంబరు 16వతేదీ సాయంత్రం 5 గంటల్లోగా పంపించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తూ...

రేపు పునర్జీవన్ సైకిల్ యాత్ర ప్రారంభం

'మీ'సేవ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

16 నుంచి విజయవాడలో నిరాహారదీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వైసిపి ప్రభుత్వ హయాంలో తొలగించిన ఈ(మీ) సేవ ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి రాగానే విధుల్లోకి తీసుకుంటామని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేయాలని గుర్తు చేశారు. శుక్రవారం వేమన విజ్ఞాన కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7న అలిపిరి నుంచి అమరావతి వరకు చేపట్టనున్న పునర్జీవన్ సైకిల్ యాత్రను, 16, 17, 18, 19 తేదీల్లో విజయవాడలో చేపట్టనున్న నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సైకిల్ యాత్రకు సిఐటియు సంపూర్ణ మద్దతిస్తుందని ప్రకటించారు. ఎంప్లాయీస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలసుబ్రమణ్యం, రామకష్ణారెడ్డి మాట్లాడుతూ 2003 నుంచి 18 ఏళ్లుగా 170 (ప్రభుత్వ అర్బన్ ఇమీ) సేవ కేంద్రాల్లో విధులు నిర్వహించిన 605 మంది ఉద్యోగులను వైసిపి పాలనలో ఉద్యోగాలు తొలగించారన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇస్తూ కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే. మీసేవ ఉద్యోగులను పనిలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వచ్చి 19 నెలలు అవుతున్నా ఇంతవరకు పట్టించుకోలేదని, శాంతియుతంగా తాము దీక్ష కార్యక్రమం చేసినట్టు వెల్లడించారు. మీసేవ కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజూ దాదాపు 467 సర్వీసులు అందించడంతోపాటు, ప్రభుత్వ శాఖలకు ఏడాదికి రూ.4 వేలకోట్లు ఆదాయాన్ని, యూజర్ చార్జీస్ రూపంలో మరో రూ.30 కోట్లు ఆదాయాన్ని సమకూర్చారన్నారు. అనంతరం సైకిల్ యాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం సభ్యులు శ్రీధర్ ,భాస్కర్, మోహిని, రేవతి సురేష్ పాల్గొన్నారు.

శ్రీధర్‌కు ఈఎస్‌ఐ ఉద్యోగుల సన్మానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎస్.శ్రీధర్ తిరుపతి ఏపీ. నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు ఆధ్వర్యంలో ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది ఆయనకు పెద్ద ఎత్తున సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఒ డాక్టర్ ఏవిఎస్ ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజారత్న, సెక్రటరీ అధికారిణి ఓ. రాధమ్మ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు బత్తలవల్లం విద్యార్థులు

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తలవల్లం విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు బంధిల కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్. గౌతమి పొదలకూరులో జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలికల జట్టుకు అండర్/ 17 కేటగిరిలో ఎంపికయ్యారు. వీరు ఒరిస్సారాష్ట్రం భువనేశ్వర్ నందు జరుగు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున పాల్గొన్నారు. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎమ్. సుబ్రహ్మణ్యం కష్ణాజిల్లా, గన్నవరంలో జరిగిన రగ్బీ రాష్ట్ర స్థాయి పోటీలలో బాలుర జట్టుకు అండర్/ 14 కేటగిరి నందు ఎంపికయ్యారు. మెగా పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు ఏఎంటి జయసుధ , ఉపాధ్యాయ బందం, విద్యా కమిటీ చైర్మన్ శ్యాంబాబు, గ్రామస్తులు అభినందించారు.

తిరుమలలో బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణంపై సమీక్ష

ప్రజాశక్తి -తిరుమల



తిరుమలలోని డంపింగ్ యార్డు వద్ద ఐఓసీఎల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతి, ఘన వ్యర్థాల నిర్వహణపై పద్మావతి అతిథి గహంలోని సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి టీటీడీ అధికారులు, ఐఓసీఎల్ ప్రతినిధులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బయో గ్యాస్ ప్లాంట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి 2026 జనవరి నాటికి అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఐఓసీఎల్ ప్రతినిధులకు అవసరమైన సహకారం అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీటీడీ తరపున సిఈ సత్యనారాయణ, ఈఈ వాటర్ వర్క్స్ సుధాకర్, హెల్త్ డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, ఐఓసీఎల్ ఈడీ పియూష్ మిట్టల్ (వర్చువల్), ఇంజినీరింగ్ సీజీఎం ఎలమరన్, సీఎస్ఆర్ డీజీఎం కైలాష్ కాంత్(వర్చువల్), డివిజనల్ హెడ్ జయంత్ కుమార్, ఇంజినీరింగ్ ఇన్ ఛార్జ్ స్వరూప్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

టిటిడి స్థానిక ఆలయాల్లో దశలవారీ శ్రీవారి సేవ

శ్రీవారి సేవకులు హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్త తంగా జనాల్లోకి తీసుకెళ్లాలని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. తిరుమలలోని సేవా సదన్ లో శ్రీవారి సేవా గ్రూప్ సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న ట్రైన్ ద ట్రైనర్స్ కార్యక్రమానికి గురువారం ఆయన విచ్చేశారు. 2000 సంవత్సరం నవంబర్ నెలలో 200 మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17 లక్షల మందికి చేరుకోవడం గొప్ప విషయం అన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్వైజర్లకు ట్రైన్ ద ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలో టీటీడీ పరిధిలోని స్థానికాలయాలన్నింటిలో శ్రీవారి సేవను దశల వారీగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో తెలిపారు. శ్రీవారి సేవకులు తమ ప్రాంతాల్లోని ఆలయాల్లోనూ శ్రీవారి సేవ చేసేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిపిఆర్ఒ డాక్టర్ రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

శ్రీవారి ట్రస్టులపై ఈవో సమీక్ష

టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర సర్వశ్రేయ ట్రస్ట్, శ్రీవేంకటేశ్వర విద్యాదానం ట్రస్ట్, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌లపై టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష నిర్వహించారు. టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో గురువారం అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈవో మాట్లాడుతూ టిటిడి విద్యా సంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సనాతన ధర్మం, నైతిక విలువలు, భక్తిభావం, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాభివద్ధి తదితర అంశాలపై బోధన చేస్తే వారు ఆదర్శవంతమైన పౌరులుగా తయారౌతారన్నారు. టిటిడి ఆసుపత్రులలో రోగులకు ఆసుపత్రుల వారీగా మందుల కొరత ఎక్కడ వుంది, ఏ ఏ మందులు అవసరం ఉంది, రోగులకు అవసరమైన మందులను ఎప్పటికప్పుడు గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. తిరుమలలోని పిఏసీ – 5లో అవసరమైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బందిని నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏఅండ్ సీఏవో ఓ బాలాజీ, స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్వీ కుమార్, బర్డ్ డైరెక్టర్ డా. జి. జగదీశ్, సీఎంవో డా. కుసుమ కుమారి, శ్రీ పద్మావతీ చిన్న పిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డా. శ్రీనాథ్ రెడ్డి, డీఈవో వెంకట సునీల్ పాల్గొన్నారు.

పోయేలోపు శ్రీవారి దర్శనం కల్పించండి

ప్రజాశక్తి - తిరుమల



'చనిపోయే ముందు ఒకసారి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కల్పించండి' అని వికలాంగులు వేడుకున్నారు. వద్ధులు, వికలాంగులకు ఒకే టైంస్లాట్ కోటా వల్ల ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి గతంలో మాదిరే వద్ధులు, వికలాంగులు, చంటి బిడ్డ తల్లులకు వేర్వేరుగా ఆఫ్లైన్ దర్శనం కల్పించాలని సీనియర్ సిటిజన్స్ వేడుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాలు రెండు తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు ప్రాంతానికి చెందిన యాత్రికులకే పరిమితం చేశారనే అపవాదును టీటీడీ మూటగట్టుకుంది. తిరుమల అన్నమయ్య భవన్ లో శుక్రవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో అనిల్ కుమార్ సింఘాల్ స్వయంగా ఈ విషయం వెల్లడించారు. టీటీడీ ప్రధానంగా తిరుమల శ్రీవారి ఆలయం, అన్నదానం, దర్శన టికెట్ల విషయంలో సమస్యలు తెలుసుకునేందుకు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ డయల్ యువర్ ఈఓ కార్యక్రమం నిర్వహించారు. అనేక రాష్ట్రాల నుంచి 23 మంది కాలర్లు ఈఓకు ఫోన్ చేసి, మాట్లాడారు. తిరుపతి జిల్లా వెంకటగిరి ప్రాంతానికి చెందిన మహేశ్వరయ్య మాట్లాడుతూ 'అయ్యా, నేను వృద్ధుడ్ని, వికలాంగుడిని, మీరిచ్చిన టిటిడి వెబ్‌సైట్‌లో దర్శన కోటా టికెట్ మూడు నెలలుగా దొరకలేదు. రెండు మూడేళ్ల కంటే ఎక్కువకాలం బతకను.. చచ్చిపోయే ముందు ఒకసారి వెంకటేశ్వర స్వామి దర్శనం కల్పించండి' అని ప్రాధేయపడ్డాడు. తప్పనిసరిగా అవకాశం కల్పిస్తామని ఈవో భరోసా ఇచ్చారు. ఏలూరుకు చెందిన

డయల్ యువర్ ఈవోకు భక్తుని ఆవేదన

వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న ఆన్లైన్ కోటా వల్ల ఆరు నెలలుగా ప్రయత్నిస్తున్నా టికెట్లు దొరకడం లేదన్నారు. కోటాను పెంచాలని కోరారు. ఢిల్లీకి చెందిన శర్మ మాట్లాడుతూ శ్రీవారి ట్రస్టుకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చానని, ఆన్లైన్లో బుక్‌చేసుకుందామంటే దర్శనం దొరకడం లేదన్నారు. టిటిడికి 1.46 లక్షల మంది డోనర్స్ ఉన్నారని, వారికి ఆన్లైన్లో కోటా టికెట్లు విడుదల చేస్తామని వెంకయ్యచౌదరి చెప్పారు.

ఒంటిమిట్ట ఆలయ అభివృ ద్ధికి మాస్టర్ ప్లాన్

ప్రాశస్త్యం ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి వచ్చే 50 ఏళ్లకు సరిపడేలా పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో శుక్రవారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు.వచ్చే 50 సంవత్సరాల నాటికి భక్తులు రోజుకు ఎంత మంది రావచ్చు, ఆలయ పరిసరాలు ఎలా ఉండాలి, భక్తులకు సరిపడేలా మౌళిక సదుపాయాలు, వసతి, రవాణా, చారిత్రక నేపథ్యం ఉట్టిపడేలా, ఆధ్యాత్మికత, మరింతగా భక్తులు వచ్చేలా ముందస్తు ప్రణాళికలతో మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. చెరువులో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం, నాలుగు మాడ వీధుల అభివద్ధి, సిసి కెమెరాల ఏర్పాటు తదితర అంశాలపై మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని సూచించారు. టిటిడి సీఈ టివి సత్యనారాయణ, ఎస్.ఈ–1 మనోహరం పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాలో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి - రేణిగుంట

పది కేజీల గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు రేణిగుంట పోలీసులు తెలిపారు. అడిషనల్ ఎస్పి రవి మనోహరాచారి ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌డిపిఒ శ్రీనివాసరావు పర్యవేక్షణలో, సిఐ జయచంద్ర సిబ్బందితో కలిసి రేణిగుంట రైల్వేస్టేషన్ సమీపంలోని కార్ పార్కింగ్ సమీపంలో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కైలాష్ బారిక (29), బాబు గౌడ్ (24)లను అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగుల్లో ఉన్న పది కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రెండు లక్షల ఉంటుందని తెలిపారు. ఈ గంజాయి ఒడిస్సా నుంచి తీసుకుని గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ ఏరియాలోని చాహల్ వ్యక్తికి అప్పగించనున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, తిరుపతి కోర్టుకు తరలించారు.

8మంది ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

అన్నమయ్య జిల్లా సానిపాయ అటవీ పరిధిలో ఎనిమిది మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేసి, వారి నుంచి 12ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఎఎస్పీ జె. కులశేఖర్ పర్యవేక్షణలో డీఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో కడప సబ్ కంట్రోల్ కు చెందిన ఆర్ఎస్ఐ పి. నరేష్ బందం స్థానిక ఎఫ్‌బిఒ ఎ. అంజనా స్వాతితో కలసి గురువారం అన్నమయ్య జల్లా సానిపాయ అటవీ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం తెల్లవారుజామున రాయవరం సెక్షన్ చిన్నముచ్చురాళ్ల గుట్ట వద్దకు చేరుకోగా, అక్కడ కొంతమంది వ్యక్తులు గుమికూడి కనిపించారు. టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని సమీపించడంతో వారు పారిపోయే ప్రయత్నం చేశారు. టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి చుట్టుముట్టారు. వారిని అధీనంలోకి తీసుకుని చుట్టుపక్కల పరిశీలించగా, 12ఎర్రచందనం దుంగలు లభించాయి. పట్టుబడిన వారు తమిళనాడు కల్లకురిచ్చి జిల్లాకు చెందిన వారుగా గుర్తించారు. దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ వీ.శ్రీనివాస రెడ్డి, ఎసిఎఫ్ జె శ్రీనివాస్ వారిని విచారించారు. సీఐ ఖాదర్ బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్పెంటర్లకు వర్క్‌షెడ్స్ నిర్మిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తిరుపతి సిటి

కార్పెంటర్లకు వర్క్‌షెడ్లు నిర్మిస్తామని ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. కార్పెంటర్ సంక్షేమ సంఘం సమావేశం పద్మావతిపురంలోని కార్యాలయంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. 30 ఏళ్లుగా తాము వర్క్ షెడ్స్ లేక ఇబ్బందులు పడుతున్నామని కార్పెంటర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవి రత్నం ఆచ్చారి చెప్పారు. వలస కార్మికులను వ్యాపారులు తీసుకొచ్చి తమకు గిట్టుబాటు ధర దక్కకుండా చేస్తున్నారని ఆయన తెలిపారు. మరోవైపు టింబర్ డిపోలు అనుమతులు లేకున్నా తలుపులు, కిటికీలు, ఇంటీరియర్ సామాగ్రీ తయారు చేసి తమ పొట్టకొడుతున్నారని ఆయన చెప్పారు. కార్పెంటర్ ల కోరిక మేరకు వర్క్ షెడ్స నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. వర్క్ షెడ్స నిర్మాణంకు అవసరమైన స్థలం వీలైనంత త్వరగా కేటాయింపుపై కలెక్టర్ తో చర్చించి నిర్ణయం తీసుకుంటామనిచెప్పారు. కార్పెంటర్ల కోసం చిత్తూరులో నగరానికి దూరంగా తాను వర్క్ షెడ్స్ నిర్మించి ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. సంక్షేమ సంఘం కార్యదర్శి కుప్పాచ్చారి, కోశాధికారి దేవరాజ్చారి తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: మండల పరిధిలోని గోపాలకృష్ణాపురం రైతు సేవా కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మధుసూదన్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల రైతులకు 1500 బస్తాల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. వ్యవసాయాధికారి కోదం మధ్య మాట్లాడుతూ రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ తీసుకుని వచ్చి యూరియా పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షుడు బాలాజీ, రైతు నాయకులు, రైతులు, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలు పునరుద్ధరణ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధి, తిప్పవరప్పాడు చాప్టాపై తుఫాను ప్రభావంతో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. రెండు రోజులుగా గూడూరు, రాపూరు, పొదలకూరు గ్రామాలకు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. శుక్రవారం నుండి వర్షాలు తగ్గడంతో వరద నీరు తగ్గుముఖం పట్టింది. దీంతో గూడూరు తహశీల్దార్ ప్రసాద్, రూరల్ ఎస్ఐ తిరుపతయ్యలు అగ్నిమాపక సిబ్బందితో కలిసి పరిశీలించి, వాహన రాక పోకలను పునరుద్ధరించారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : త్వరలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని కక్షిదారులు రాజీపడే కేసులు పరిష్కరించుకోవాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ సి రాఘవేంద్ర సూచించారు. శుక్రవారం పుత్తూరు సబ్ కోర్టు హాల్‌లో ఆయన న్యాయ వాదులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాలి సురేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

తరగతి గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతన తరగతి గదులను శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ రాజశేఖర్, దాత దశరథ రెడ్డి, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి, గదులను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దాతల సాయంతో తరగతి గదులను నిర్మించడం చాలా శుభపరిణామమని ఎమ్మెల్యే కొనియాడారు. దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కళాశాల సిబ్బంది, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొబ్బరికాయలకు బహిరంగ వేలం

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: శ్రీ తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం పూజా సామాగ్రి, కొబ్బరికాయలు విక్రయించుకునే హక్కుకు బహిరంగ వేలం నిర్వహించారు. ఒక సంవత్సరానికి కొబ్బరికాయల విక్రయానికి రూ.4,30,000, కొబ్బరి చిప్పలు సేకరణ హక్కు గాను రూ. 38,000, పాదరక్షలు భద్రపరుచుకునే హక్కుకు రూ. 8000 ఆదాయం వచ్చినట్లు చైర్మన్ సోమశేఖర్ రెడ్డి, ఈవో, రవీందర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు రాజన్న, సిరివెళ్ళ రమేష్, శేఖర్, రాజేశ్వరి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

గున్నయ్య మృతికి నివాళి

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలం, వెంకటరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు కావలి గున్నయ్య(75) గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మండల టిడిపి అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యే పాశం సునీల్ ఆదేశాల మేరకు హరిష్ నాయుడుతో కలిసి మృతుని కుటుంబానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

స్కూలుకు దారి ఎటు?

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట పట్టణం, పాంచాలి నగర్, మూడవ వార్డులో పిల్లలు స్కూల్కు వెళ్లాలంటే రోడ్డు మొత్తం నీరు మయంగా మారింది. పిల్లలు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు, అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తున్నారు తప్ప తగు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలకు రోడ్డంతా గుంతలమయం, బురద మయంగా మారి పిల్లలు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు మేల్కొని పిల్లలకు దారిని కల్పించాలని కోరుతున్నారు.

గుత్తా విజయకుమార్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం మనస్తత్వశాస్త్ర పరిశోధక విద్యార్థి విజయ్ కుమార్‌కు డాక్టరేట్ డిగ్రీ ప్రదానం చేసినట్లు సీఈ రాజమాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన సహిత విద్య ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రవర్తనా నైపుణ్యాలను బోధించడంలో - ఉపాధ్యాయుల యొక్క ప్రమేయాత్మక మరియు ప్రభావం అనే అంశం పైన పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించారు. సైకాలజీ విభాగం సహిత విద్య లో డాక్టరేట్ పొందుట గర్వించదగిన విషయమని, విద్యావేత్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

ముగిసిన కార్యశాల

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో రెండు రోజులుగా జరుగుతున్న వర్క్ షాప్ విశ్వవిద్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ భాషా సమితి ముఖ్య ప్రతినిధి డా. కె. గిరిధర్ రావు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ భారతీయ భాషల్లో ఉన్న పదజాలాన్ని ఈ తరానికి అందించడంలో ఈ వర్క్‌షాప్ ఉద్దేశ్యమన్నారు.

ముగిసిన జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటీ, తిరుపతి లోని వెటర్నరీ సైన్స్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహించిన రెండవ పీజీ నేషనల్ కాన్ఫరెన్స్ విజయవంతంగా ముగిసింది. వెటర్నరీ పరిశోధన, నూతన ఆవిష్కరణలు, జంతు ఆరోగ్యం మరియు ఉత్పాదకతపై వాటి ప్రభావం అనే అంశంపై ఈ సదస్సు దేశవ్యాప్తంగా ఉన్న పీజీ విద్యార్థులకు ఒక ప్రత్యేక వేదికను అందించింది.

వాట్సాప్ గవర్నెన్స్ ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల ముంగిటకే ప్రభుత్వ విభాగాల సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పొందేందుకు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి జిఓ. నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి అర్బన్ మండలం తిరుపతి నగరపాలక సంస్థ 7, 8 డివిజన్ లో ప్రత్యేక ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ఎలా సద్వినియోగం చేసుకోవాలో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. 9552300009 వాట్సాప్ గవర్నెన్స్ షాట్ ఫామ్ ద్వారా 709 సేవలను అందుబాటులో ప్రభుత్వం ఉంచిందన్నారు.

వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేయండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పుత్తూరు రూరల్ మండలంలోని వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని కోరుతూ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రులకు శుక్రవారం విజయవాడలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విజయ్ బాబు మాట్లాడుతూ గాలేరు - నగరి ప్రాజెక్టుతో సంబంధం లేకుండా, వేణుగోపాల్ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తే ఆ ప్రాజెక్టులోకి చేరే సుమారు 70 శాతం వర్షం నీరు, పుత్తూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు చేరుతుందని తెలిపారు. అక్కడ నుంచి వేపగుంట, అడవి కొత్తూరు రిజర్వాయర్లకు, నగరి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నీరు చేరుతుందన్నారు. దీంతో నగరి నియోజకవర్గంలో రైతులకు సాగునీరు పుత్తూరు, నగరి మున్సిపాలిటీలోని ప్రజలకు తాగునీరు పుష్కలంగా లభిస్తుందన్నారు. వేణుగోపాల్ సాగర్ నుంచి కెనాల్స్ ఉన్నందున ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, అక్కడ నుంచి నీటిని పంపిణీ చేయడం సులభమని తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: విశాఖపట్టణంలో డిసెంబర్ 31 నుండి నిర్వహించనున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణవనం మండలంలో కార్మికులతో ఆయన సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంమోడీ కార్మికులపై ప్రభావం చూపుతున్న అతిపెద్ద కార్మిక సంఘం సిఐటియు అని స్పష్టం చేశారు. మురా కార్మికులు, పంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు, చేనేత కార్మికులు, అన్ని రకాల కార్మికులు విశాఖపట్నంలో జరిగే మహాసభలకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలోనారాయణవనం మండలం కార్యదర్శి ముని శంకర్, అశోక్, ముని వేలు, రమేష్, హరి, లక్ష్మి, అముద, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన వారికే టిడిపి అధ్యక్ష పదవి ఇవ్వాలి : రాజేంద్ర

ప్రజాశక్తి - నాయుడుపేట: పట్టణ టిడిపి అధ్యక్ష పదవిని ఎవ్వరిసంచో పార్టీలో ఉండి పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఇవ్వాలని నిన్న మొన్నటిదాకా వైసిపి పార్టీలో ఉండి టిడిపి నాయకులను కార్యకర్తలను ప్రతి విషయంలోనూ అనేక ఇబ్బందులకు గురిచేసి వినతిని చెప్పలేని రీతిలో దుర్భాషలాడి టిడిపి పార్టీ పై ఎన్నో అపూయాత్యాలకు పాల్పడి ఈరోజు పార్టీ మారి టిడిపిలో చేరిన ఎస్.కె రఫీకి టిడిపి అధ్యక్ష పదవి ఇవ్వకూడదని తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల రాజేంద్ర, జడ్డు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. టిడిపి నాయకుల తరఫున గురువారం ఎమ్మెల్యే విజయశ్రీకి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. సూళ్లూరుపేట టిడిపి పరిశీలకులు జడ్డు ప్రసాద్‌ను శుక్రవారం నెల్లూరులోని ఆయన నివాసంలో కలిసి ఆయనకు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని రాజేంద్ర తెలిపారు. పరిశీలకులు ఈ విషయంలో సానుకూలంగానే స్పందించారని తెలిపారు.

గ్రామీణాభివృద్ధికే డిడిఓ కార్యాలయాల ఏర్పాటు

ప్రజాశక్తి - నాయుడుపేట: పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టపరిచి, గ్రామీణ అభివృద్ధి సాధించడానికి సిఎం సహకారంతో డిప్యూటీ సిఎం రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్‌గా 77 డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలను గురువారం ప్రారంభించారని నాయుడుపేట ఏఎంసి చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్ తెలియజేశారు. శుక్రవారం నాయుడుపేట, జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థలో పదోన్నతులు లేక సుమారు పదివేల మంది పంచాయతీరాజ్ శాఖ పదోన్నతులు కల్పించారని తెలియజేశారు. డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు ద్వారా త్వరితగతిన గ్రామీణ సేవలు అందుతాయన్నారు. పంచాయతీల్లో శానిటేషన్, తాగునీటి సరఫరా, పంచాయతీ ఆస్తుల ఆక్రమణ, ఇతర అనేక సమస్యలు వెనువెంటనే పరిష్కారం అవుతాయని తెలియజేశారు. డిడిఓ కార్యాలయాలు మినీ కలెక్టరేట్లుగా ప్రజలకు సేవలందించనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అల్లూ కృష్ణారావు, గండి.సతీష్, బాలకృష్ణ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

కలత్తూరు వరద బాధితులకు గృహోపకరణాలు వితరణ

ప్రజాశక్తి - కేవిబి పురం: కేవిబి పురం మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కలత్తూరు వరద బాధితులకు శుక్రవారం కుక్కర్, స్టీల్ బిందెలను విరాళంగా అందించారు. ఈ రోజు నిర్వహించిన మెగా పిటిఎం 3.0 లో వరద బాధితులకు ఈ గృహోపకరణాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూనాటి సురేష్, మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీపతి, రవికుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

జగన్ క్షమాపణ చెప్పాలి : రాగల

ప్రజాశక్తి - క్యాంపస్: హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా మాట్లాడినందుకు మాజీ సిఎం జగన్మోహన్ క్షమాపణ చెప్పాలని తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు గుర్రం శివప్రసాద్ అబ్బూరిచంద్రబాబు నాయుడులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పరకామణి చోరీ కేసు విషయంలో అహంకారంతో నువ్వు మాట్లాడుతున్నారు సమాజం క్షమించదన్నారు. పరకామణి దొంగలు, కల్తీ నెయ్యి దొంగలు అందరికీ పెద్ద బాస్ జగన్ అని ఆనంద్ గౌడ్ విమర్శించారు.

శ్రీవారి సొమ్ము కాజేసిన వారికి శిక్షలు తప్పవు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల శ్రీవారి సొమ్ము కాజేసిన ఎంతటి వారికైనా శిక్షలు తప్పవని, భూమన కరుణాకర్ రెడ్డి చైర్మన్ గా ఉన్న సమయంలోనే పరకామణి కేసు లోకంలోకి ద్వారా రాజీ చేయబడిందని స్వయం ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో బోలేబాబా, వైష్ణవి డైరీలో నిర్వాహకులతో చిన్నప్పన్న బేరాలు కుదిరిచ్చి, కల్తీ నెయ్యి వ్యవహారంలో కోట్లు వెనకేసుకోవడానికి కారణమైన వ్యక్తిని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తిరుపతిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సమర్థించుకున్నారు. ఈ వ్యక్తికి 2234 జీవో ద్వారా ఢిల్లీలోని ఏపీ భవన్ స్పెషల్ లైజనింగ్ ఆఫీసర్ గా పదవి అంటగట్టి, అటు తరువాత కల్తీనెయ్యి వ్యవహారంలో ముడుపులు అందేటట్లు సహకరించిందనుకున్నారు ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ గా పోస్టు కోరడం, ప్రభుత్వం నుండి దర్యాప్తు రావడం చూస్తుంటే ఇది కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డికి తిరుమల శ్రీవారు అంటే నమ్మకం లేదు కాబట్టే ఎప్పుడు వచ్చినా డిక్లరేషన్ పై సంతకం చేయలేదన్నారు. భక్తి విశ్వాసాలు లేని వ్యక్తి జగన్ తిరుమల పవిత్రత గురించి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. పరకామణి చోరీ కేసుకు సంబంధించి ఎల్లకేంత భూమన కరుణాకర్ రెడ్డి నిజం ఒప్పుకుని, తనతో పాటుగా మిగిలిన వారిని విచారించాలని కోరడం ఈ కేసులో ప్రభుత్వం ఉన్నదని నిరూపితమైందన్నారు. తాను భూమన కరుణాకర్ రెడ్డికి వందల కోట్ల విలువైన 47 ఆస్తుల వివరాలను ఆధారాలతో సహా రాష్ట్ర ప్రజల ముందు ఉంచానని, దీనిపై భూమన ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. పరకామణి కేసులో పారదర్శకంగా విచారణ జరిగిన న్యాయస్థానంకు సిఐడి అధికారులు తుది నివేదికను సమర్పించడం జరిగిందని, ఇక దీని వెనుక ఉన్న వారిని అరెస్టు చేయడమే తరువాయి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర యాదవ, అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, పుష్పావతి, మన్యం శ్రీనివాసులు, మునిశేఖర్ రాయల్ పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థికి నగదు బహుమతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ప్రభుత్వ జడ్పీ హైస్కూల్లో మెరిట్ విద్యార్థికి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. దామలచెరువు జడ్పీ హైస్కూల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన గుండ్లపల్లి పంచాయతీకి చెందిన పేయన్నగారిపల్లికి చెందిన సి.మోనిష్‌కు చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పాటూరు మోహన్, తమ్ముడు పాటూరు దామోదరం జ్ఞాపకార్థం 1116 రూపాయల నగదు ప్రోత్సాహక బహుమతిగా అందించి అభినందించారు.

వయోవృద్ధుల పోషణ చేపట్టాలి : ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: వయోవృద్ధుల పోషణ, డిజిటల్ మోసాల నియంత్రణకు చట్టాలు సవరించాలని తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి సూచించారు. శుక్రవారం పార్లమెంట్‌లో వయోవృద్ధుల గౌరవప్రద జీవనం, డిజిటల్ యుగంలో వినియోగదారుల రక్షణ కోసం రెండు కీలక ప్రైవేట్ మెంబర్ బిల్లులను ప్రవేశపెట్టారు. వయోవద్ధుల భరణంపై ఉన్న గరిష్ట పరిమితిని తొలగించడం, పిల్లల ఆదాయం, వయోవద్ధుల అవసరాల ఆధారంగా ట్రిబ్యునల్ భరణం నిర్ణయించే అవకాశం కల్పించడం, వ ద్ధులను నిర్లక్ష్యం చేస్తే ఆరు నెలల జైలు లేదా లక్ష రూపాయల జరిమానా విధించడం వంటి నిబంధనలు ఇందులో ఉన్నట్లు ఎంపీ పేర్కొన్నారు. అలాగే ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్‌ల రద్దు ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు.

ఎస్‌టియు తిరుపతి నగర కమిటీ ఏకగ్రీవం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల, పట్నూలు వీధి ఆవరణలో ఏర్పాటు చేసిన ఎస్ టి యు మండల కౌన్సిల్ సమావేశం లో ఎస్ టి యు తిరుపతి నగర శాఖ నూతన కార్యవర్గం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. గౌరవాధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, అధ్యక్షులు బి .రమేష్ నాయక్ ,ప్రధాన కార్యదర్శి:పి .మనోహర్, ఆర్థిక కార్యదర్శి: ఏ.వాసు, మహిళా కన్వీనర్ :జయసుధ, అసోసియేట్ అధ్యక్షులుగా వినోద్ , నవీన్ , యువరాజ్ ఎన్నికయ్యారు. .ఎన్నికల అధికారిగా వాసు, పరిశీలకులుగా గాజుల నాగేశ్వరరావు ,జగన్నాథం వ్యవహరించారు.

పేదలకు మూడు సెంట్ల ఇంటిస్థలాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - రేణిగుంట: మండల పరిధిలోని పేదలకు మూడు సెంట్ల ఇంటిస్థలాలివ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్ విజ్ఞప్తి చేశారు. రేణిగుంటలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎంఎల్ఎ బొజ్జల సుధీర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె.హరినాథ్ మాట్లాడుతూ ఏర్పేడు మండలం పాగాలి వద్ద దాదాపు నాలుగువేల మందికి ఇంటి స్థలాలను జగనన్న కాలనీల్లో ఇచ్చారన్నారు. అయితే ఇప్పటికీ నిర్మాణాలు చేపట్టలేదన్నారు. రేణిగుంట బాయ్స్ హైస్కూలు నుంచి బిసి హాస్టల్ వరకూ, ఎంఆరఒ ఆఫీసుకు వచ్చేందుకు వీలుగా సిసి రోడ్డు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి, సిపిఎం నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు. సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక లక్ష్యమని ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి అన్నారు.

గిరిజనులకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు : మండల పరిదిలోని నచ్చనేరి, వెంకటాపాలెం, చింతలపాలెం, కోబాకమిట్ట, మేర్లపాక, గోవిందవరం గ్రామాలకు చెందిన ఎస్టీ కాలనీవాసులు తుపానుతో తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో దాతలు, డొనేట్ కార్ట్ , ఆశ ఎన్జీవో సహకారంతో రేణిగుంట సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యవసరాలు, దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి వై శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్జీవో సంస్థలు సహాయ కార్యక్రమాలకు ముందుకు రావడం సత్పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై ఎన్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కళాకారులను ఆదరించండి: జగన్నాథం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో ఉన్న కళాకారులను ఆదరించాలని, రాబోయే రోజుల్లో తిరుపతి పరిసర ప్రాంతాలలో చిత్ర పరిశ్రమ కూడా ఏర్పాటు అయ్యే విధంగా ప్రజాధరణ పొందాలని టిడిపి నేత జగన్నాథం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో తిరుపతి యువతి, యువకులు నూతనంగా రూపొందిస్తున్న “ నెక్స్ ఫెస్టివల్ “ చిత్ర యూనిట్ తో కలిసి ఆయన మాట్లాడారు. విభిన్న కథాంశాలకు సంబంధించిన చిత్రాలను రూపొందిస్తున్న తిరుపతి చిత్ర కళాకారులకు రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా తిరుపతి నగర ప్రజలు తమ ఆదరణను చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చిత్ర కథానాయకుడు లోకేష్, కథానాయకి అమృత బిందు, దర్శకుడు ఆమూరు శివ మాట్లాడుతూ తిరుపతి కళాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని ఈ చిత్రంలో ప్రదర్శింపబడడం జరుగుతుందని, తిరుపతి చుట్టుపక్కల ఉన్న యువతలో ఆసక్తి గల వారిని ఐక్యం చేస్తూ వివిధ రకాల చిత్రాలను భవిష్యత్తులో తీయాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ కళాకారుడు శ్యాంభోల హరినాథ్, వడ్లమూడి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఇస్కాన్ కెరీర్ అండ్ స్కిల్స్ కాంటెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: యువతకు స్కిల్స్ పెంపొందించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో తిరుపతి ఇస్కాన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. భగవద్గీత యువతకు మార్గదర్శకాన్ని చూపుతుందని ఆయన అన్నారు. ఇస్కాన్ జనవరి 15వ తేదీ వరకు నిర్వహించనున్న నేషనల్ కెరీర్ అండ్ స్కిల్స్ కంటెస్ట్ పోస్టర్‌ను తన శ్రీమతి సత్యవతితో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ తిరుపతి అధ్యక్షులు రేవతి రమణ దాస్, ఉపాధ్యక్షులు రూపేశ్వర్ చైతన్య దాస్, జనరల్ మేనేజర్ బలభద్ర మాధవ దాస్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదు: హరిప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల తిరుపతి దేవస్థానం గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి లేదని, ఆయన ఏనాడైనా తిరుమలకు వచ్చి స్వామి మీద విశ్వాసం ఉందని డిక్లరేషన్ లో సంతకం చేశారా అంటూ ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ విమర్శించారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డికి మతిభ్రమించిందని, ఈ క్రమంలోనే ప్రెస్ మీట్ పెట్టి అవాస్తవాలను అలా ఓకగా రాష్ట్ర ప్రజలకు చెప్పారన్నారు. నవరత్నాల పథకాలను అమలు చేయడానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించిన వ్యక్తి కూడా నేడు నీతులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కౌలు రైతులను ప్రభుత్వంలో లేని నాడే జనసేన పార్టీ అధినేతగా పవన్ కళ్యాణ్ 300 మందిని ఆదుకున్నారని, నేడు కూటమి ప్రభుత్వంలో రైతులను పట్టించుకోవడంలేదని జగన్ అనడంలో అర్థం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన సేవలను కూటమి ప్రభుత్వం అందించిందన్నారు. ప్రజలు ఇచ్చిన షాక్ తో ఆయన ఇంకా కోలుకోలేదని ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, చైతన్య, భరత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పేరెంట్స్, టీచర్ మీట్

ప్రజాశక్తి - తడ: తడ మండలం, అండగుండాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం అండగుండాల మోడల్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మోహన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేఖర్ నాయక్, మండల విద్యాశాఖ అధికారులు వేములు, మల్లికార్జున రావుఏపి మోడల్ స్కూల్, తడ, ఉన్నత పాఠశాల, కాశింగాడు కుప్పంలో జరిగిన తల్లీ దండ్రుల సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోహనరెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి చిన్న బజార్ వీధి, గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ తమీం అహ్మద్, ఎస్ఐ సునీల్ కుమార్, స్కూల్ హెడ్ మాస్టర్, టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు వాణి ఆధ్వర్యంలో మెగా టీచర్స్, పేరెట్స్ మీట్ కార్యక్రముం నిర్వహించారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. బుచ్చినాయుడు కండ్రిగ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని, గాంధీనగర్ ఎంపీపీఈ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గూడూరు, మినీ గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం మెగా పి.టి.యమ్ కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: స్థానిక కొర్లగుంట, మోడల్ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల చేతిలోనే పిల్లల భవిష్యత్తు ఉందన్నారు.

ప్రజాశక్తి - పాకాల: పాకాల మండలం, దామల్ చెరువు ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ప్రజాశక్తి - పిచ్చాటూరు: నారాయణవనం తమిళ మెయిన్ హైస్కూల్, పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్, సత్యవేడు, జ్యోతి రావ్ పూలే గురుకుల పాఠశాలల్లో శుక్రవారం ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిమూలం అతిథిగా విచ్చేశారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని, చెన్నూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: మండలంలోని ఏపీ మోడల్ స్కూలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.బి సరళ ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - రేణిగుంట: రేణిగుంట, ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ 3.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విచ్చేశారు.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: స్థానిక బైరాగి పట్టెడలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్ డే సమావేశం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బండి మధుసూదన రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.

ప్రజాశక్తి - రామచంద్రాపురం : మండల పరిధిలోని అనుపల్లి, నెత్త కుప్పం, ఎన్ఆర్ కమ్మపల్లి, కుప్పం బాదురు, పరమాల, మిట్టూరు, సొరకాయల పాల్యం, కేకేవి పురం, కమ్మపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ల ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మార్కండేయ నాయుడు, ఎంపీడీవో పులిరామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎస్ కుమార్ ఆధ్వర్యంలో టీచర్స్, పేరెంట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి -కోట : కోట జిల్లా బాలుర, బాలికల పాఠశాలలు, కొత్తపట్నం, ఊను గుంట పాలెం, తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో మెగా పేరెంట్, టీచర్స్ ఆత్మీయ సమావేశం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: వెంకటగిరి బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్పిడిఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ సభ్యులు వెంకట సుబ్బారెడ్డి విచ్చేశారు.

ప్రజాశక్తి-ఏర్పేడు: యండి పుత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మెగా పిటిఎం 3.0 కార్యక్రమం సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండలంలోని అన్ని పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన తల్లిదండ్రులను ఉపాధ్యాయుల సమావేశానికి వాకాడు తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయి ప్రసాద్, ఎంఈఓ ఆనంద్, నసీం అలీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

క్రైం న్యూస్

ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలుశిక్ష, రూ.6 లక్షలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు వెలుగురించినట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. తిరుమల తుంబురు తీర్థం పరిధిలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన పలని లక్ష్మణన్ ఎర్రచందనం స్మగ్లింగ్ కోసం వచ్చినట్లుగా నిర్ధారణ అవడంతో న్యాయమూర్తి లక్ష్మణన్‌కు శిక్ష విధించారన్నారు. కోర్టు ఆదేశాల మేరకు స్మగ్లర్‌ను నెల్లూరు జైలుకు పంపినట్లు తెలిపారు.

ఆటోను ఢీకొన్న బైకు.. వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - నాయుడుపేట: ఆటో, బైక్ ఢీకొని వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరు వద్ద నెల్లూరు, నాయుడుపేటహైవేపై శుక్రవారం చోటుచేసుకుంది. నాయుడుపేట పట్టణం నుంచి షుగర్ ఫ్యాక్టరీ వైపు ద్విచక్ర వాహనంపై ఒక యువకుడు అతివేగంగా వెళుతూ వేగాన్ని నియంత్రించలేక పోవడంతో, బైక్ అదుపుతప్పి తుమ్మూరు ఎస్టి కాలనీ వద్ద ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొని, పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్ కిందకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో బైక్ పై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో అద్దం పగిలి, ఆటో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయాలపాయలైన ద్విచక్ర వాహనం నడిపిన యువకుడిని నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారని స్థానికులు తెలిపారు. ఆటో నాయుడుపేట చంద్రబాబు నాయుడు కాలనీ చెందిన వ్యక్తిదని సమాచారం.

భార్య, ప్రియుడిపై భర్త దాడి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని గేట్ పుత్తూరు ప్రాంతంలో హరి, లక్ష్మి దంపతులు కాపురముంటున్నారు. ఇటీవల లక్ష్మికి శివ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. శుక్రవారం పనుల నిమిత్తం బయటకు వెళ్లిన హరికి ఏదో అనుమానం కలగడంతో తిరిగి ఇంటికొచ్చాడు. అప్పటికే శివ ఇంట్లో ఉండటాన్ని గమనించిన హరి, ఆవేశంతో ఇద్దరిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో లక్ష్మికి, శివకు గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. వారికి ఆరు నెలల క్రితమే పెళ్లయిందని, పిల్లలు లేరని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - చంద్రగిరి: చంద్రగిరి మండలం, కొంగరవారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఖుఎ కంప్యూటర్ ల్యాబ్‌ను తన సొంత నిధులతో దోర్నకంబాలకు చెంది బైరెడ్డి భాను ప్రకాష్ ప్రారంభించారు. అదేవిధంగా నర్సింగాపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు కంప్యూటర్లో శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేయాలన్న ఆలోచనతో కంప్యూటర్ ల్యాబ్లు ఏర్పాటు చేస్తున్నానని ఆయన తెలిపారు.

యునైటెడ్ క్రిస్మస్ సంబరాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: సిపిహెచ్ మినిస్ట్రీస్ చర్చ్ కాంపౌండ్ లో బిషప్స్ డయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో యునైటెడ్ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ ఎదుటివారిని ప్రేమించడం, సహకరించడం అలవాటుగా ఉండాలని సూచించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జార్జ్ పాపఫ్, అనిల్ పాల్, భాస్కర్ రావు, ఇమ్మానియేల్, జ్యోతి, రవితేజ, విక్టర్ ఫాల్, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సర్టిఫికెట్ కోర్స్ విజయవంతం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థతో దేశమంతా ఒకే పన్ను వ్యవస్థ అమలులోకి వచ్చిందని డాక్టర్ చంద్రమౌళి పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకులు డాక్టర్ జి.తిరుమలయ్య ఆధ్వర్యంలో 50 రోజుల సర్టిఫికెట్ కోర్సు శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ జీఎస్టీ సర్టిఫికెట్ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ జి.తిరుమలయ్య, డాక్టర్ ఏ. దేవకి, డాక్టర్ వి.వాసవి, శ్రీనివాసులు, లక్ష్మీ, జ్యోతి, నాగరాజు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గేట్ పుత్తూరు రైల్వే దారి మూసివేత

ప్రజాశక్తి - పుత్తూరు : గేట్ పుత్తూరు వైపు వెళ్లేందుకు ఉపయోగిస్తున్న రైల్వే దారిని అధికారులు పూర్తిగా మూసివేశారు. ద్రౌపది దేవి సమేత ధర్మరాజుల ఆలయం ఎదురుగా ఉన్న ఈ దారిలో ప్రతిరోజూ వేలాది పరిసర గ్రామస్తులు రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో ఇదే మార్గంలో ప్రయాణించి, ఓ వ్యక్తి రైలు ఢీకొని మరణించడంతో, బాధితుల కుటుంబ సభ్యులు రైల్వే విభాగంపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా రైల్వే అధికారులు ఆ దారిని పూర్తిగా మూసివేయాలని నిర్ణయించారు. ఈ దారి మూసివేతతో స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులను కోరుతున్నారు.

బాలయ్య అభిమానులకు నిరాశ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : హీరో బాలకృష్ణ నటించిన అఖండ సినిమా విడుదల వాయిదా పడటంతో అభిమానులు నిరాశకు గురయ్యారు. శుక్రవారం పుత్తూరు నగరంలోని విష్ణు మహల్, శ్రీనావాస థియేటర్లలో ప్రీమియర్ షోలు వేస్తారని అభిమానులు ఎదురుచూశారు. శనివారం కూడా ఆ సినిమా విడుదల కాకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు.

ప్రతిభకు లేదు వికలత్వం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రతిభకు వికలత్వం అడ్డుకాదనీ, ప్రోత్సహిస్తే దివ్యాంగులు సైతం అన్ని రంగాల్లో రాణిస్తారని ఎంఈవో భువనేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక మునిసిపల్ ప్రైమరీ స్కూల్ ఎస్ఆర్ఎన్ కాలనీ లోగల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులు అనేక రంగాల్లో రాణిస్తున్నారనీ, వారిని ప్రోత్సహించి చదివిస్తే సాధారణ పిల్లల వలె ఎదుగుతారని చెప్పారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందనీ, పిల్లలను భవిత కేంద్రానికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గుర్రప్ప, ఐఇఆర్పిలు జనార్దన్, మజ్ను, ఐఈడిఎస్ ఎస్ వరలక్ష్మి, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ తీరుపై న్యాయమూర్తికి ఫిర్యాదు

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత తీరుపై సత్యవేడు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఆ కళాశాల విద్యార్థులు, లెక్చరర్లు, సిబ్బంది ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. శుక్రవారం కళాశాల నుండి విద్యార్థులు, లెక్చరర్లు, సిబ్బంది కలిసి కోర్టు ఆవరణానికి చేరుకొని ప్రిన్సిపాల్ సుజాత వ్యవహార శైలిపై, రాతపూర్వక వినతిని న్యాయమూర్తి వెంకట నాగరాజుకు సమర్పించారు. ఈ నేపథ్యంలో కోర్టు ఆవరణంలో విద్యార్థులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న తమను ప్రిన్సిపాల్ సుజాత మానసికంగాను, భౌతికంగాను హింసిస్తున్నారన్నారు. రోజువారి హాజరు విషయంలో నియమ ఉల్లంఘన చేస్తూ ప్రతి క్లాసులోనూ స్వయంగా ప్రిన్సిపాలే అటెండెన్స నమోదు చేస్తున్నారని ఐదు నిమిషాలు లేటుగా వచ్చిన రోజు మొత్తం ఆబ్సెంట్ వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ,వైస్ ప్రిన్సిపాల్ శామ్యూల్ అరవింద్, ఇంగ్లీష్ లెక్చరర్ హేనా, హరి, ఈశ్వర్, ఇతర లెక్చరర్లు, పలువురు కార్యాలయ సిబ్బంది, పలువురు విద్యార్థిని విద్యార్థులు, న్యాయవాది రాజా తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు ఆవశ్యకం

ప్రజాశక్తి - క్యాంపస్ : పశు వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు ఆవశ్యకం అని ముఖ్యఅతిథులు పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం వెటర్నరీ కళాశాలలో "ఇంపాక్ట్ ఆఫ్ వెటర్నరీ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఆన్ అనిమల్ హెల్త్ అండ్ ప్రొడక్టివిటీ" అనే అంశంపై రెండవ పీజీ జాతీయస్థాయి సదస్సు వర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించారు. చెన్నై ప్రకాష్ ఫుడ్స్ అండ్ ఫీడ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ డివిఆర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ వెటర్నరీ రంగంలో నూతన ఆవిష్కరణల ఆవశ్యకత ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. వర్సిటీ ఇన్చార్జ్ విసి ఆచార్య జేవి రమణ మాట్లాడుతూ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలను వినూత్నంగా ఆవిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు సౌకర్యాలు శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని విభిన్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. డాక్టర్ పూసల సురేష్ మాట్లాడుతూ అనిమల్ హస్బెండ్రీ కి సంబంధించిన నూతన పరిశోధన ల్యాబ్ లను, వాటి ప్రాముఖ్యతను ఆసక్తికరమైన అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీలత, డాక్టర్ కిషోర్ ప్రయాగ, డాక్టర్ ఆర్వి సురేష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి జగపతి రామయ్య, డాక్టర్ రాంబాబు, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ కె సుధీర్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ చైతన్య, రాజా, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

భాషల ఏకరీతి శాస్త్రీయ, సాంకేతిక పరిభాషలపై జాతీయ కార్యశాల

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో "భారతీయ భాషల ఏకరీతి శాస్త్రీయ మరియు సాంకేతిక పరిభాషల"పై జాతీయ కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ భాషావేత్తలు, విద్యా నిపుణులను కలిసి భారతీయ భాషలలో సమర్థవంతంగా ఉపయోగించగల ప్రామాణిక శాస్త్రీయ, సాంకేతిక పరిభాషలను అభివృద్ధి చేయడంపై చర్చించడం జరిగింది. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం (%ూజువీ%), అభివృద్ధి చెందుతున్న విభాగాలలో సమన్వయ పరిభాషలు కోసం పెరుగుతున్న అవసరాన్ని పరిష్కరించడం ఈ వర్క్‌షాప్ ముఖ్యలక్ష్యం అని విసి ఆచార్య కృష్ణమూర్తి పేర్కొన్నారు. ప్రముఖ పండితులు, ఎడిటర్, సంభాషణ సందేశం, సంస్కృత భారతి, బెంగళూరు డా.జనార్ధన హెగ్డే మాట్లాడుతూ భారతీయ భాషలకు ఏకరీతి శాస్త్రీయ, సాంకేతిక పరిభాష ఆవశ్యకతను వివరించారు. న్యూఢిల్లీలోని భారతీయ భాషా సమితి ముఖ్యప్రతినిధి డా.కె.గిరిధర్ రావు మాట్లాడుతూ ఏకరీతిలోనే పరిభాషలు అందుబాటులో ఉన్న విద్యా వనరులను సృష్టించడానికి, జ్ఞాన వ్యాప్తిని పెంచడానికి మరియు అభ్యాసకులలో భాషా గర్వాన్ని పెంపొందించడానికి అవసరమని నొక్కి చెప్పారు. సాంకేతిక సెషన్‌లు, చర్చలు వర్క్‌షాప్‌లో బహుళ నేపథ్య సెషన్‌లు ఉంటాయని, వీటిపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలలోని వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి వచ్చే 50 ఏళ్లకు సరిపడేలా పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో శుక్రవారం అధికారులతో ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, వచ్చే 50 సంవత్సరాల నాటికి భక్తులు రోజుకు ఎంత మంది రావచ్చు, ఆలయ పరిసరాలు ఎలా ఉండాలి, భక్తులకు సరిపడేలా మౌళిక సదుపాయాలు, వసతి, రవాణా, చారిత్రక నేపథ్యం ఉట్టిపడేలా, ఆధ్యాత్మికత, మరింతగా భక్తులు వచ్చేలా ముందస్తు ప్రణాళికతో మాస్టర్ ప్లాన్ ను రూపొందించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

పరీక్షా ఫలితాలను వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్నటువంటి ఎస్వీ యూనివర్సిటీ అనుబంధ విద్యాసంస్థల్లో ఎంబిఏ, ఎంసిఏ, పిజి విద్యార్థుల మొదటి సంవత్సర పరీక్ష ఫలితాలను వెంటనే విడుదల చేయాలని, ఎగ్జామ్ ఫీజు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వర్సిటీల కన్నా ఎస్వీయూలో ఎగ్జామ్ ఫీజు అధికంగా వసూలు చేస్తున్నారని, ఎగ్జామ్ ఫీజులు తక్షణమే తగ్గించాలని కోరుతూ రెక్టర్ అప్పారావు కు విద్యార్థి సంఘాల నేతలు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగ్జామ్ రాసి నెలలు గడుస్తున్న ఇంతవరకు ఫలితాలను విడుదల చేయడంలో యూనివర్సిటీ అధికారులు నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్నారు, దీనివలన విద్యార్థులలో యూనివర్సిటీ పై తప్పుడు ఆలోచనలు ఏర్పడి, పక్క వర్సిటీల వైపు మగ్గుచూపుతున్నారు. ఇలానే జరిగినట్లయితే రాబోవు సంవత్సరం యూనివర్సిటీ అనుబంధం లో ఉన్నటువంటి విద్యాసంస్థలలో పూర్తిగా విద్యార్థుల కొరత ఏర్పడే పరిస్థితి ఉంది, ఇప్పటికే యూనివర్సిటీ విద్యార్థుల కొరతతో కొట్టుమిట్టలాడుతూ ఉంది, ఇలా పరీక్ష ఫలితాలను సకాలంలో విడుదల చేయకపోతే పూర్తిగా నిర్వీర్యం అయిపోతుంది, అలా జరగకుండా యూనివర్సిటీ అధికారులు వెంటనే పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని విద్యార్థి సంఘాలుగా కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో %ూక్ష్మాఖ% ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్ జిల్లా కార్యదర్శి హెచ్. లోకేష్, ఏపీ %ూూఎూ%జిల్లా అధ్యక్షులు ఎం.ముని %ూక్షీూఖీ%జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, %చీూఖక్షీ% తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వీణా నోబుల్ దాస్ ఎండోమెంట్ లెక్చర్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఎస్‌పీఎంవీవీ) ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ వీనా నోబుల్ దాస్ ఎండోమెంట్ లెక్చర్ - 8 ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ విభాగం ప్రొఫెసర్ రమేష్ కొట్టి ప్రధాన అతిథిగా హాజరై "డీకోలొనైజింగ్ ఎన్విరాన్‌మెంటలిజం: ది ఈకోఫెమినిస్టిక్ వే" అనే అంశంపై ముఖ్యోపన్యాసం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రొఫెసర్ రమేష్ కొట్టి పర్యావరణ చర్చలను వలస భావజాలం నుండి విముక్తం చేయాల్సిన అవసరాన్ని విశదీకరించారు. పర్యావరణ సమస్యలు లింగ సంబంధ, సాంస్కృతిక, వలస అనంతర దృక్కోణాల ద్వారా విశ్లేషించినప్పుడు మాత్రమే సమగ్ర పరిష్కారాలు సాధ్యమవుతాయన్నారు. ఈకోఫెమినిజం పర్యావరణ వైషమ్యాలపై కొత్త దృష్టికోణాన్ని అందిస్తుందని వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంగ్లీష్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై.ఎస్. శారద ప్రొఫెసర్ వీనా నోబుల్ దాస్ సాహిత్య సేవలను స్మరించుకున్నారు. ఇలాంటి శాస్త్రోపన్యాసాలు ఆమె అకాల మరణానంతరం కూడా ఆమె విద్యా వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయని చెప్పారు.ఎండోమెంట్ దాతలైన ప్రొఫెసర్ వీనా నోబుల్ దాస్ కుమార్తెలు శ్రీమతి షరీన్ మరియు శ్రీమతి హెప్సిబా ఈ కార్యక్రమానికి అంతర్జాలం ద్వారా హాజరై ఆంగ్లశాఖకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌పీఎంవీవీ ఆంగ్లశాఖ విశ్రాంత ఆచార్యులు అశోకరాణి, ప్రొఫెసర్లు హరిపద్మారాణి నీరజ, నిర్మల మరియు పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు మరియు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విద్యార్థులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం వందనసమర్పణ తో ముగిసింది.

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ఎంతటివారైనా, మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవని నాయుపేట డిఎస్పి చెంచుబాబు హెచ్చరించారు. శుక్రవారం దొరవారిసత్రం పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి పలు రికార్డ్స్‌ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు జరగకుండ చూడాలని పోలీస్ లకు సూచించారు. మద్యం తాగి వాహనలను నడిపితే కేసులు నమోదు చేయాలని, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే సీజ్ చేయాలని అధికారులకు చూసించారు. అదేవిధంగా మహిళలు మీద జరిగే నేరాలను అరికట్టాలని పోలీస్ లకు చూసించారు. విరువెంట సిఐ. సంగమేశ్వరరావు, ఎస్ఐ. అజయ్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

పాఠశాలల్లో నంది విద్యా నటేశ్వరి కార్యక్రమం

ప్రజాశక్తి - క్యాంపస్ : మారుతున్న నేటి ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థిని, విద్యార్థులకు భారతీయ సాంస్కృతిక సంగీత, నాట్య, వాద్య వంటి గొప్ప సంప్రదాయ కళల గురించి అవగాహన కల్పించేందుకు తిరుపతిలోని పాఠశాలల్లో నందివిద్యా నటేశ్వరి కార్యక్రమం గురువారం నిర్వహించారు. శ్రీ కంచి కామకోటి పీఠం హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా నిర్వహించిన నందివిద్యా నటేశ్వరి మృదంగ, నాట్యంతో కూడిన సాంస్కృతిక కార్యక్రమం తిరుపతిలో ఉన్నటువంటి టీటీడీ, ప్రభుత్వ 50 పాఠశాలలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల, గాత్ర విభాగాధిపతి శబరి గిరీష్ పర్యవేక్షణలో కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారు నేర్చుకున్న కళలను నేటి తరానికి పరిచయం చేశారు. ఇందులో భాగంగా విద్యానగర్ లోని ఎంపీపీఎస్ పాఠశాలలో డా. పి. శరత్ చంద్ర వారి శిష్య బృందంతో కలిసి భరతనాట్యం కార్యక్రమం పలువురు విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆకట్టుకుంది.

హెల్మెట్ ధరించి వాహనాలు నడపండి

ప్రజాశక్తి - రామచంద్రాపురం: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి, ప్రమాదాలలో ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్సై భక్తవత్సలం కోరారు. శుక్రవారం ఆర్ సి పురం ప్రధాన కూడలి వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రికార్డులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే 9440796731 ఫోన్ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, ధనంజయులు, ఓబుల్ రెడ్డి, సి రాజశేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండల పరిధిలోని స్థానిక భవిత కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య , భవిత పాఠశాల ఉపాధ్యాయులు అయ్యప్ప రెడ్డి, నయోమి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తిలో జరిగిన జిల్లా స్థాయి వికలాంగుల స్పోర్ట్స్ మీట్‌లో ప్రథమ బహుమతి జస్వంత్ (షాట్ పుట్), ద్వితీయ బహుమతి ప్రణతి (రన్నింగ్), తృతీయ బహుమతి జగన్ (లాంగ్ జంప్) సాధించారు. విద్యాశాఖధికారుల చేతుల మీదుగా విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో సత్ఫలితాలు

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: శ్రీకాళహస్తి డివిజన్, బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారి ఆధ్వర్యంలో శుక్రవారం భూసార పరీక్షల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వరలకేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడి రైతులు సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి షణ్ముగం మాట్లాడుతూ ఈ విధానంలో పర్యావరణానికి, నేల సారవంతానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతికి చెందిన వ్యవసాయ అధికారులు, సిబ్బంది, బిఎన్ కండ్రిగ మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు ఫల సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : లయన్స్ క్లబ్ ఆఫ్ గూడూరు వైజేపీ, టౌన్ అండ్ వెస్ట్ క్లబ్ సేవ కార్యక్రమాలలో భాగంగా గూడూరు, చవటపాలెం గిరిజన కాలనీ వరద బాధితులకు శుక్రవారం ఫల సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంజేఫ్ లయన్ ఆర్.వి రావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా సహాయ కార్యక్రమాలను ముందుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ అడిషనల్ క్యాబినెట్ సెక్రెటరీ ఎంజేఫ్ వై.గురునాధం, వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ సుధాకర్, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ యం.శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాలకు అండగా రాజనేని

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : తుపాను ప్రభావంతో గూడూరు మండల పరిధిలోని విందూరు గిరిజన కాలనీలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. స్థానిక అంగన్వాడీ కార్యకర్త బండి కోటేశ్వరి, రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ రాజనేని శ్రీనివాసులు నాయుడుకు కాలనీ వాసుల ఇబ్బంది తెలియ చేయడంతో, వారు 30 మంది గిరిజన కుటుంబాలకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనులు రాజనేనికి ధన్యవాదాలు తెలిపారు.